దరఖాస్తుల ఆహ్వానం

గొల్లపల్లి, జనవరి 5: గొల్లపల్లి ఆదర్శ పాఠశాలలో 6వ తరగతిలో 100 సీట్లు, 7, 8, 9, పదో తరగతుల్లో ఖాళీ సీట్ల భర్తీకి ఆన్‌లైన్‌లో సోమవారం నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపాల్ సుంకరి రవి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, పీహెచ్‌సీ, ఈడబ్ల్యూఎస్ విద్యార్థులు రూ. 125, ఓసీ విద్యార్థులు రూ. 200 ఆన్‌లైన్‌లో ఫీజు చెల్లించాల్సి ఉంటుందన్నారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు ఏప్రిల్ 3 నుంచి హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవాలని పేర్కొన్నారు. ఏప్రిల్ 13న 6వ తరగతి విద్యార్థులకు ఉదయం 10 నుంచి 12 గంటల వరకు, 7, 8, 9, పదో తరగతి విద్యార్థులకు మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పరీక్ష ఉంటుందని తెలిపారు. వివరాలకు సెల్ నంబర్ 95505 90300లో సంప్రదించాలని కోరారు.

ఉచిత గుండె వైద్య శిబిరానికి స్పందన

కథలాపూర్, జనవరి 5: కథలాపూర్ మండలం భూషణరావుపేటలో కరీంనగర్‌లోని మెడికవర్ దవాఖాన ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత గుండె వైద్య శిబిరం నిర్వహించారు. సుమారు 120 మంది గ్రామస్తులకు వివిధ పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఆరోగ్యంపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. వైద్యుడు శ్రీకాంత్, నాయకులు శశిధర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, చిన్నారెడ్డి, శేఖర్‌రెడ్డి, జనార్దన్‌రెడ్డి, కృష్ణ, రాజేందర్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థిక చేయూత

సంపత్ కుటుంబసభ్యులకు నగదు అందజేస్తున్న ఆర్టీసీ ఉద్యోగులు

జగిత్యాల, జనవరి 5: జగిత్యాల ఆర్టీసీ డిపోలో పని చేస్తున్న కండక్టర్ సంపత్ ఇటీవల మృతి చెందారు. కాగా, డిపోలోని తోటి ఉద్యోగులు రూ. 94,600 సేకరించారు. కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ మండలం గోపులాపూర్ గ్రామంలో సంపత్ ఇంటికి వెళ్లి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. నగదుతో పాటు నిత్యావసర సరుకులు అందజేశారు. ఇక్కడ ఆర్టీసీ ఉద్యోగులు మధుకర్, రాజ్‌కుమార్, భీమరాజం, రాజ్‌కుమార్, భిక్షపతి, శ్రీనివాస్, తదితరులున్నారు. అలాగే, జగిత్యాల మండలం పొలాస గ్రామంలో షార్ట్ సర్క్యూట్‌తో అగ్ని ప్రమాదం సంభవించి ఎడెల్లి గంగారాంకు చెందిన ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. కాగా, గంగారాం కుటుంబానికి శ్రీభక్త మార్కండేయ యువజన స్వచ్ఛంద సేవా సమితి సభ్యులు రూ. 10 వేలతో పాటు దాతల సహకారంతో రూ. 25 వేల నగదు, 50 కిలోల బియ్యం, నిత్యావసర సరుకులు అందజేశారు. గంగారాం కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు గాజంగి నందయ్య, ఎలుగందుల శంకరయ్య, పిన్నంశెట్టి హనుమాండ్లు, గుండేటి లక్ష్మీనారాయణ, కటకం శంకరయ్య, బూర్ల సత్యనారాయణ, పద్మశాలీ సేవా సంఘం మాజీ అధ్యక్షుడు ఒల్లాల గంగాధర్, అలిశెట్టి ఈశ్వరయ్య, శ్రీ భక్త మార్కండేయ యువజన స్వచ్ఛంద సేవా సమితి అధ్యక్షుడు చిలుకమారి శ్రీనివాస్, కొక్కుల సుదర్శన్, ఆకుబత్తిని శ్రీనివాస్, కస్తూరి శశిధర్, మానపురి శ్రీనివాస్, అనుమల్ల శ్రీనివాస్, కోమాకుల సుదర్శన్, జోగ మల్లేశం, మాచర్ల శంకర్, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత కంటి శస్త్ర చికిత్సలు

జగిత్యాల, జనవరి 5: జగిత్యాలలోని పావని కంటి దవాఖాన, ఆపీ, రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో నియోజకవర్గానికి చెందిన 15 మందికి ఆదివారం ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ ఉచితంగా కంటి శస్త్ర చికిత్సలు చేసి, కళ్లద్దాలు, మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయ్, మాజీ సర్పంచ్ రమణా రావు, దవాఖాన సిబ్బంది, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

కరాటేతో ఆత్మస్థైర్యం పెంపొందుతుంది

విద్యార్థికి ప్రశంసా పత్రం అందజేస్తున్న విప్ లక్ష్మణ్‌కుమార్

ధర్మపురి, జనవరి 5: కరాటేతో ఆత్మస్థైర్యం పెంపొందుతుందని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ పేర్కొన్నారు. ధర్మపురి పట్టణంలోని ఎస్సారార్ గార్డెన్స్‌లో డ్రాగన్ స్క్వాడ్ కుంగ్-ఫూ అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం విద్యార్థులకు బెల్టుల ప్రదానోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ హాజరై 150 మంది విద్యార్థులకు బెల్టులు, ప్రశంసా పత్రాలు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ వేముల నాగలక్ష్మి, డ్రాగన్ స్క్వాడ్ కుంగ్-ఫూ అకాడమీ ఫౌండర్ రాజమల్లు, ప్రెసిడెంట్ రాజేందర్, జనరల్ సెక్రటరి కస్తూరి ప్రవీణ్, ఆర్గనైజర్ చంద్రయ్య, రమేశ్, నాయకులు దినేశ్, చిలుముల లక్ష్మణ్, వేముల రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

జగిత్యాల టౌన్, జనవరి 5: జిల్లా కేంద్రంలోని చింతకుంట చెరువు సమీపంలో గల శ్రీసూర్యనారాయణ ధనలక్ష్మి సహిత ధన్వంతరి ఆలయంలో హోల్‌సేల్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను జిల్లా డ్రగ్ ఇన్స్పెక్టర్ ఉపేందర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకుడు చిలకముక్కు నాగరాజు, హోల్‌సేల్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షుడు గాలిపల్లి నర్సయ్య, వడ్లకొండ రవీందర్, ఆలయ ఫౌండర్ డాక్టర్ రాజన్న, ఆలయ అధ్యక్షుడు పాత్తెపు శంకర్, కార్యదర్శి వీ శంకర్, డాక్టర్ ధనుంజయ, సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం, డాక్టర్ వెంకటరాజం, గుండ సుధాకర్, సుబ్బారావు, రాధాకిషన్, నీలి కిషన్, తదితరులు పాల్గొన్నారు.

ఎల్ ఎల్ బీ పరీక్షలు వాయిదా

కమాన్‌చౌరస్తా, జనవరి 5 : శాతవాహన యూనివర్సిటీ పరిధిలో ఎల్ఎల్‌బీ ఫిఫ్త్ సెమిస్టర్ పరీక్షలు ఈ నెల 6 నుంచి నిర్వహించాల్సి ఉండగా, వాటిని టెట్ కారణంగా వాయిదా వేసినట్లు పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ శ్రీరంగ ప్రసాద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జనవరి 20 వరకు టెట్ కొనసాగనుండగా, ఎల్ఎల్‌బీ ఐదో సెమిస్టర్ పరీక్షలు 20వ తేదీ తర్వాత నిర్వహించాలని పలువురు వీసీకి విన్నవించిన నేపథ్యంలో పరీక్షలు వాయిదా వేస్తున్నట్లు యూనివర్సిటీ అధికారులు తెలిపారు. ఈ క్రమంలో శాతవాహన యూనివర్సిటీ వీసీకి ఎల్ఎల్‌బీ విద్యార్థి సంఘం నాయకుడు సముద్రాల రాజేందర్, విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

తెప్పలపై వాగు దాటుతున్న మహిళా రైతులు(ఫైల్)

పిల్లర్ల దశలో నిలిచిపోయిన వంతెన

అసంపూర్తిగా వంతెన

- పంట చేలకు వెళ్లడానికి దట్నూర్ వాసుల ఇక్కట్లు
- త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని వేడుకోలు

గొల్లపల్లి, జనవరి 5: గొల్లపల్లి మండలం దట్నూర్ గ్రామంలో సమారు 400 కుటుంబాలు ఉండగా, అందరూ వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారు. గ్రామాన్ని ఆనుకొని వాగు ఉంది. కాగా, వాగు అవతలి వైపు గ్రామస్తుల వ్యవసాయ భూములు ఉన్నాయి. దీంతో రైతులు పంట పొలాలకు, గీత కార్మికులు కల్లు గీయడానికి వాగు దాటి వెళ్లాలి. చలికాలం, వేసవికాలంలో మొకాలిలోతు నీళ్లు ఉండడంతో వాగు దాటుతున్నారు. వానకాలంలో మాత్రం నీళ్లు ఎక్కువగా ఉండడంతో వాగు దాటడానికి రైతులు, వ్యవసాయ కూలీలు, గీత కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నాటు పడవలు, తెప్పలపై వాగు దాటుతున్నారు. లేదంటే కిలో మీటరు దూరంలో ఉన్న వ్యవసాయ పొలాలకు 8 కిలో మీటర్లు ప్రయాణించి చిల్వాకోడూర్ మీదుగా అబ్బాపూర్ ఎస్సారెస్పీ కాల్వ పక్క నుంచి వాగు అవతలి వైపున్న పొలాలకు వెళ్లి పనులు చేసుకోవాల్సిన పరిస్థితి. గ్రామస్తుల ఇబ్బందులను తెలుసుకున్న మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ దట్నూర్ వాగుపై వంతెన నిర్మాణానికి రూ. 5.60 కోట్లతో ప్రతిపాదనలు తయారు చేయించారు. అందులో రూ. 3 కోట్లు మంజూరు చేయగా, పనులకు టెండర్ పిలిచారు. కాంట్రాక్టర్ వాగులో పిల్లర్లు పూర్తి చేశారు. వాగు దాటడానికి 137 మీటర్ల పొడవు కాగా, 12 పిల్లర్లు వేయడానికి సుమారు రూ. 2.50 కోట్లు ఖర్చు అయ్యాయని, మరో రూ.2.40 కోట్లు మంజూరు చేస్తే వంతెన నిర్మాణం పూర్తవుతుందని కాంట్రాక్టర్ పేర్కొంటున్నారు. వంతెనకు ఇరువైపులా రోడ్డు, రక్షణ గోడల నిర్మాణం చేపట్టాల్సి ఉంటుందన్నారు. ప్రభుత్వం స్పందించి వంతెన నిర్మాణానికి నిధులు మంజూరి చేసి, త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

జిల్లా విద్యాశాఖ తీరుతో ప్రభుత్వ పాఠశాలలు నిర్వీర్యం

- విలేకరుల సమావేశంలో కరీంనగర్ మాజీ మేయర్ రవీందర్ సింగ్

కరీంనగర్ కార్పొరేషన్, జనవరి 5: జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలను నిర్వీర్యం చేసేలా విద్యా శాఖ వ్యవహరిస్తున్నదని కరీంనగర్ మాజీ మేయర్ సర్దార్ రవీందర్‌సింగ్ విమర్శించారు. ఓ వైపు ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తున్నామని చెబుతున్న రాష్ట్ర ప్రభుత్వం, మరోవైపు జిల్లాలో ప్రైవేటు పాఠశాలలతో ఎంవోయూ చేసుకోవడం ఏమిటని ప్రశ్నించారు. ఆదివారం స్థానిక ఓ హోటల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, స్వయంగా సీఎం రేవంత్‌రెడ్డి ఇటీవల టీచర్ల బహిరంగ సభలో ప్రభుత్వ పాఠశాలల్లో మాత్రమే అన్ని క్వాలిఫికేషన్స్ ఉన్న ఉపాధ్యాయులు బోధిస్తున్నారని చెప్పారని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సర్కారు పాఠశాలకు పెద్దపీట వేస్తున్నామని చెబుతుండగా, జిల్లాలో కలెక్టర్ పమేలా సత్పతి, డీఈవో జనార్దన్ రావు మాత్రం ప్రైవేట్ పాఠశాలలను ప్రోత్సహించేలా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఇటీవల అల్పోర్స్ పాఠశాలలో జరిగిన ఒలింపియాడ్ శిక్షణ తరగతులకు డీఈవో హాజరై ప్రైవేట్ శిక్షణ తరగతులను ప్రోత్సహించారని ఆరోపించారు. అల్పోర్స్ విద్యాసంస్థల అధినేత ప్రభుత్వం తన దగ్గరికి వస్తున్నదని కార్యక్రమ ఫొటోలను వాట్సాప్ ద్వారా ప్రచారం చేసుకుంటున్నారని విమర్శించారు. అల్పోర్స్ కాలేజీ ఒలింపియాడ్ శిక్షణ తరగతులకు హాజరు కాని ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులకు డీఈవో ఎలా నోటీసులు జారీ చేస్తారని ప్రశ్నించారు. ఒక ఎమ్మెల్సీ అభ్యర్థి విద్యాసంస్థలకు వెళ్లి కలెక్టర్, డీఈవో ప్రోగ్రామ్స్ నిర్వహించడం సరికాదన్నారు. జిల్లా విద్యాశాఖ చేపడుతున్న కార్యక్రమాలతో రానున్న రోజుల్లో విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలను నమ్మే పరిస్థితి లేకుండా పోతుందన్నారు.

గంజాయి తరలిస్తున్న పలువురి అరెస్ట్

సారంగాపూర్, జనవరి 5: మండలంలోని రేచపల్లి గ్రామానికి చెందిన జీ రాజేశం అలియాస్ సిద్ధు ఆదివారం గంజాయి తరలిస్తుండగా పట్టుకొని అరెస్టు చేసినట్లు ఎస్ఐ దత్తాద్రి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. సిద్ధు గంజాయి తరలిస్తున్నాడనే పక్కా సమాచారంతో రేచపల్లి ఎక్స్‌రోడ్ వద్ద పట్టుకోగా అతని వద్ద 1050 గ్రాముల ఎండు గంజాయి దొరికినట్లు తెలిపారు. గంజాయితో పాటు ద్విచక్ర వాహనం, సెల్ ఫోన్ స్వాధీనం చేసుకొని సిద్ధును రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొన్నారు. కాగా, సిద్ధు గతంలోనూ పోలీస్ స్టేషన్ ఆవరణలోని వాహనంలో గంజాయి దొంగతనం చేసిన కేసులో జైలుకు వెళ్లి బయటకు వచ్చాడని తెలిపారు. ముంబైకి వెళ్లి రెండు రోజుల క్రితం రేచపల్లికి వచ్చినట్లు చెప్పారు. ఇక్కడికి వస్తుండగా గుర్తు తెలియని వ్యక్తుల వద్ద 1200 గ్రాముల గంజాయి కొని తీసుకువచ్చాడన్నారు. అందులో కొంత తాగి మిగితాది జగిత్యాల చుట్టుపక్కల అమ్మడానికి తీసుకెళ్తుండగా పక్క సమాచారంతో పట్టుకొని రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ దత్తాద్రి పేర్కొన్నారు.

పెగడపల్లి, జనవరి 5: పెగడపల్లి మండలం నర్సింహునిపేట గ్రామశివారులో పోలీసులు గంజాయిని పట్టుకున్నారు. ఎస్ఐ రవికిరణ్ తెలిపిన వివరాల ప్రకారం.. ఎస్పీ అశోక్‌కుమార్ ఆదేశాల మేరకు డీఎస్పీ రఘుచందర్ ఆధ్వర్యంలో మల్యాల సీఐ నీలం రవి పర్యవేక్షణలో ఎస్ఐ రవికిరణ్, సిబ్బంది ఆదివారం నర్సింహునిపేట శివారులో నిర్మానుష్య ప్రదేశంలో రెక్కీ నిర్వహించినట్లు తెలిపారు. గంజాయి తరలిస్తున్న నలుగురిని పట్టుకున్నట్లు పేర్కొన్నారు. ఇందులో పెగడపల్లికి చెందిన వారు ముగ్గురు, కరీంనగర్ జిల్లా కొత్తపల్లికి చెందిన వారు ఒకరు ఉన్నట్లు తెలిపారు. వారి వద్ద నుంచి కిలో గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు.

ముందస్తు సంక్రాంతి సంబురాలు

వేడుకల్లో పాల్గొన్న ఆర్యవైశ్య సంఘం సభ్యులు

మెట్‌పల్లి, జనవరి 5: పట్టణంలోని వాసవి గార్డెన్స్‌లో ఆదివారం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ముందస్తు సంక్రాంతి సంబురాలు ఘనంగా జరుపుకొన్నారు. డ్రాయింగ్, పతంగుల ఎగరవేత, ముగ్గుల పోటీలు నిర్వహించారు. గెలుపొందిన పిల్లలు, మహిళలకు బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం సామూహిక భోజనాలు చేశారు. ఈ సంబురాల్లో ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు మైలారపు లింబాద్రి, పట్టణాధ్యక్షుడు రాంబాబు, నాయకుడు కోట సుమన్, తదితరులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం

కథలాపూర్, జనవరి 5: కథలాపూర్ మండలం భూషణరావుపేట గ్రామంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో ఆదివారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో 35 మంది రక్తదానం చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ ప్రతినిధులు శ్రీనివాస్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, జనార్దన్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి, సంజీవ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు క్విజ్ పోటీలు

కోరుట్ల, జనవరి 5: పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం సర్వెంట్స్ ఆఫ్ ఉమ్మా సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు మహ్మద్ ప్రవక్త జీవిత చరిత్రపై క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈసందర్భంగా 417 మంది విద్యార్థులు క్విజ్ పోటీల్లో పాల్గొనగా, విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఇక్కడ మదర్సా ప్రతినిధులు హజ్రత్ ముఫ్తీ మజర్ ఆల్ ఖాసీం, ముజిబ్ ఉర్ రహ్మాన్ ఖాసీం, మౌలానా అబ్దుల్ ఖాసీం, తదితరులున్నారు.

యాదవ సంఘాల బలోపేతానికి కృషి

యాదవులకు సభ్యత్వ నమోదు రసీదు అందజేస్తున్న మల్లేశ్‌యాదవ్

మల్లాపూర్, జనవరి 5: గ్రామాల్లో యాదవ సంఘాల బలోపేతానికి కృషి చేస్తానని యాదవ సంఘం జిల్లా అడహక్ కమిటీ అధ్యక్షుడు గణవేని మల్లేశ్‌యాదవ్ పేర్కొన్నారు. మొగిలిపేట గ్రామంలో ఆదివారం ఆయన యాదవ సంఘ సభ్యులతో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా సలహాదారు తోట్ల చిన్నయ్య, కార్యవర్గ సభ్యుడు తిప్పనవేని రవి, నాయకులు యాదిరెడ్డి, భూమన్న, బక్కయ్య, చిన్నమల్లయ్య, రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభావంతుడికి ఆత్మీయ సత్కారం



శ్రావణ్‌గౌడ్‌ను సత్కరిస్తున్న గౌడ సంఘం సభ్యులు

మారుతీనగర్, జనవరి 5: పట్టణానికి చెందిన ఎనుగందుల శ్రావణ్‌గౌడ్ గ్రూప్-4 ఉద్యోగం సాధించగా, ఆదివారం గీత కార్మిక సహకార సంఘం అధ్యక్షుడు పూదరి సుధాకర్‌గౌడ్ ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గీత కార్మిక సంఘం సభ్యులు సుఖేందర్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, చిన్నయ్యగౌడ్, చిన్న అంజుగౌడ్, సత్యనారాయణ, శంకర్‌గౌడ్, కిశోర్, ప్రణయ్, రాజేశ్వర్‌గౌడ్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

పీఏసీఎస్ ఏర్పాటు కోసం సంతకాల సేకరణ

సంతకాలు సేకరిస్తున్న రైతులు

ధర్మపురి, జనవరి 5: ధర్మపురి మండలం నేరెళ్లలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఏర్పాటు కోసం ఆదివారం నేరెళ్ల, గోవిందుపల్లి గ్రామాల రైతుల సంతకాలు సేకరించారు. న్యాయవాది జాజాల రమేశ్ ఆధ్వర్యంలో నేరెళ్ల గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో నేరెళ్ల, గోవిందుపల్లి రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుల అభిప్రాయం తీసుకొని, సంతకాలు సేకరించారు. 1968 నుంచి 2004 వరకు నేరెళ్లలో సహకార సంఘం ఉండేదని, సిబ్బంది కొరతతో నాడు ధర్మపురి సహకార సంఘంలో విలీనం చేశారని గుర్తు చేశారు. దీనిని దృష్టిలో ఉంచుకొని నూతన సహకార సంఘాల ఏర్పాటులో భాగంగా నేరెళ్లలో నూతన సహకార సంఘాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి సహకార సంఘం వైస్ చైర్మన్ రాజేశం, డైరెక్టర్ లక్ష్మి, మాజీ ఎంపీటీసీ సత్యం, తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యులకు సత్కారం

మార్కెట్ కమిటీ చైర్మన్ మాదం వినోద్‌ను సన్మానిస్తున్న యాదవ సంఘం సభ్యులు

మేడిపల్లి, జనవరి 5: మండల కేంద్రంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు మిట్టపల్లి రాజిరెడ్డి, డైరెక్టర్లు ఏలేటి మహేశ్ రెడ్డి, సురకంటి రాజిరెడ్డి, మామిడి రమ, గంగారెడ్డిని ఆదివారం ఉమ్మడి మేడిపల్లి రెడ్డి సంఘం ఆధ్వర్యంలో శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం మండలాధ్యక్షుడు నోముల నరసింహారెడ్డి, కోశాధికారి కాలగిరి రాజేందర్, సభ్యులు అన్నాడి జలపతిరెడ్డి, కొప్పెర లింగారెడ్డి, ఏనుగు రమేశ్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, దశరథ రెడ్డి, తిరుపతిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అలాగే, పోరుమల్ల గ్రామానికి చెందిన మాదం వినోద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా, ముబీన్‌పాషా డైరెక్టర్‌గా ఎన్నికకాగా, కల్వకోట గ్రామంలో యాదవ సంఘం సభ్యులు శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆదె లక్ష్మీరాజం, సభ్యులు ఆదె రవీందర్, ఆదె రమేశ్, మహేందర్, దుబ్బయ్య, అంజయ్య, రాచర్ల అంజయ్య, యాదవ కుల స్తులు, తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

వేదికపై పూర్వ విద్యార్థులు

రాయికల్. జనవరి 5: పట్టణంలోని శివాజీరెడ్డి గార్డెన్‌లో ఆదివారం రాయికల్ జడ్పీ ఉన్నత పాఠశాలలో 1989-90 బ్యాచ్ పదో తరగతి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ముప్పై నాలుగు సంవత్సరాల తర్వాత కలుసుకున్న మిత్రులు తమ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించారు. అనంతరం సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన

వీణవంక, జనవరి 5: రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా మండలంలోని చల్లూరు గ్రామంలో ఆదివారం రాత్రి వాహనదారులకు ఎస్ఐ తోట తిరుపతి ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు నివారించవచ్చని, వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడుకూడదని సూచించారు. అతివేగం వల్ల ప్రమాదాలకు ఆస్కారం ఉంటుందని, వేగాన్ని తగ్గించి సురక్షితమైన ప్రయాణం చేయాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే భారీ జరిమానాతో పాటు జైలు శిక్షలు ఉంటాయని హెచ్చరించారు.

11న అలిశెట్టి ప్రభాకర్ పురస్కారాలు ప్రదానం

జగిత్యాల, జనవరి 5: జిల్లా కేంద్రంలోని శివసాయి రెసిడెన్సీలో కళాశ్రీ సాహితీ వేదిక ఆధ్వర్యంలో ఈనెల 11న అలిశెట్టి ప్రభాకర్ రాష్ట్ర స్థాయి పురస్కారాలు ప్రదానం చేస్తామని కళాశ్రీ అధినేత గుండేటి రాజు, ప్రోగ్రామ్ కన్వీనర్ ఏవీఎన్ రాజు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బలగం చిత్రం ఫేమ్ బలగం సత్తన్న హాజరవుతారని పేర్కొన్నారు. పురస్కారాల గ్రహీతలు ప్రముఖ కవి, రచయిత డాక్టర్ కల్వకుంట్ల రామకృష్ణ (కరీంనగర్), డాక్టర్ పొన్నం రవిచంద్ర (కరీంనగర్), రచయిత, గాయకుడు మురళిమధు (కరీంనగర్), ప్రముఖ రచయిత డాక్టర్ రాధకుసుమ (హైదరాబాద్), డాక్టర్ వాణి (హైదరాబాద్), మాదారపు వాణిశ్రీ (హన్మకొండ)కి పురస్కారాలు అందజేయనున్నట్లు సంధానకర్తలు మద్దెల సరోజన, అయిత అనిత, లక్కరాజు శ్రీలక్ష్మి, వంగ గీతారెడ్డి, నమిలికొండ సాకేత తెలిపారు. ఈ కార్యక్రమానికి కవులు, కళాకారులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

హామీల అమలులో సర్కారు విఫలం

జగిత్యాల రూరల్, జనవరి 5: దివ్యాంగులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ సర్కార్ విఫలమైందని జిల్లా దివ్యాంగుల సంఘం నాయకుడు అస్గర్ మహ్మద్ ఖాన్ పేర్కొన్నారు. పట్టణంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, దివ్యాంగుల పింఛన్ రూ. 6 వేలకు పెంచుతామని హామీచ్చి నెరవేర్చలేదన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో దివ్యాంగులకు రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు.

తెలంగాణ సంస్కృతికి ప్రతీక ముగ్గులు

జగిత్యాల రూరల్: మహిళలకు బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ సతీమణి, తదితరులు

జగిత్యాల, డిసెంబర్ 5: ముగ్గులు తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలుస్తాయని మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని మానస స్కూల్ ఆవరణలో స్వరస్నేహం సంగీత సాహిత్య సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. కాగా, ముఖ్య అతిథులుగా అదనపు కలెక్టర్ బీఎస్ లత, మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి హాజరై పోటీలను ప్రారంభించారు. అనంతరం ముగ్గులను తిలకించి విజేతలను ప్రకటించి, బహుమతులు ప్రదానం చేశారు. అలాగే, అదనపు కలెక్టర్, మున్సిపల్ చైర్‌పర్సన్‌ను నిర్వాహకులు శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్వరస్నేహం సంగీత సాహిత్య సామాజిక సేవా సంస్థ సభ్యులు రాధ, రచన, పద్మ, శ్రీలత, భానుప్రియ, రాధిక, రాణి, మమత, మహిళలు, విద్యార్థులు పాలొన్నారు.

జగిత్యాల రూరల్, జనవరి 5: జిల్లా కేంద్రంలోని శక్తి గణపతి సర్కిల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ సతీమణి మాధిక, డాక్టర్ మైత్రి జైపాల్ రెడ్డి హాజరై ముగ్గులు వేసిన మహిళలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో శక్తి గణపతి సర్కిల్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

సంఘాలు-కార్యవర్గం

మారుతీనగర్, జనవరి 5: మెట్‌పల్లి పట్టణంలోని 11వ వార్డు వాడకట్టు పద్మశాలీ సంఘం, మోచీ సంఘం కార్యవర్గాలను ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పద్మశాలీ సంఘం వాడకట్టు అధ్యక్షుడిగా చిలివేరి ప్రసాద్, ఉపాధ్యక్షుడిగా పసునూరి నారాయణ, ప్రధాన, సహాయ కార్యదర్శిగా సింగని గంగరాజం, పొన్న సాయిబాబా, కోశాధికారిగా రంగు శ్రీనివాస్, సహ కోశాధికారిగా అనిల్‌కుమార్ ఎన్నికయ్యారు. అ